శివలింగానికి అభిషేకాలు చేస్తున్న భక్తులు

నామాలగుండు వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజలో పాల్గొన్న కార్పొరేటర్ సామల హేమ

ఏకబిల్వం.. శివార్పణం

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

ప్రత్యేక అలంకరణలో శివుడు

బేగంపేట్/సికింద్రాబాద్/మారేడ్‌పల్లి, మార్చి 8: మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని లష్కర్‌లో ఉన్న శివాలయాలు భక్తులతో మార్మోగాయి. శుక్రవారం శివాలయాల్లో భక్తులు పూలు, పండ్లు సమర్పించి శివుడికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలోని శ్రీ వీరభద్రస్వామి, మహాకాళేశ్వరస్వామి ,బేగంపేట్ రామలింగేశ్వరిస్వామి, హైదర్‌బస్తీ ప్రాంతాల్లోని దేవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు చేశారు. దేవాలయాల్లో పూజలు చేసేందుకు ఆయా శివాలయాల నిర్వాహకులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ పరిధిలో ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచే భక్తులతో ఆలయాలు రద్దీగా కనిపించాయి.ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు ఉదయాన్నే ఆలయాలకు చేరుకొని స్వామి వారికి పూజలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

నామాలగుండులో...

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కార్పొరేటర్ హేమ నామాలగుండులోని వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా డివిజన్ ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

సికింద్రాబాద్‌లో...

సికింద్రాబాద్ పరిధిలోని పలు శివాలయాల్లో అభిషేకాలు,అర్చనలు,హోమాలు,రుద్రాభిషేకాలు కనుల పండువగా జరిగాయి.ఆలయ నిర్వాహకులు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొన్నారు. ఆలయ చైర్మన్ నోముల ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

రద్దీగా మారిన పండ్ల మార్కెట్లు..

మహా శివరాత్రి పండగ సందర్భంగా పండ్ల దుకాణాలు భక్తుల కిక్కిరిసిపోయాయి. వారాసిగూడ చౌరస్తాలో కొనుగోలు దారులతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

నీలం బాలయ్య దొడ్డిలో ఉన్న పురాతన శ్రీ సిద్ధి రామలింగేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం చేస్తున్న బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి –బన్సీలాల్‌పేట్

మారేడ్‌పల్లిలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సురేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్, ఆలయ చైర్మన్ సి. సంతోష్ యాదవ్ తదితరులు

మారేడ్‌పల్లి సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో జరిగిన మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

11 నుంచి కుష్ఠు నివారణకు సర్వే

కుష్ఠు నివారణపై ఆశవర్కర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న యూపీహెచ్‌సీ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ సక్కుబాయి

సికింద్రాబాద్/బన్సీలాల్‌పేట్,మార్చి 8: ఈ నెల 11 నుంచి కుష్ఠు నివారణకు ఇంటింటా సర్వే నిర్వహించి కుష్ఠు వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి చికిత్స అందించాలని సీతాఫల్‌మండి యూపీహెచ్‌సీ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ సక్కుబాయి వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం సీతాఫల్‌మండి యూపీహెచ్‌సీలో ఆశవర్కర్లతో నిర్వహించిన సమావేశంలో కుష్ఠు వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను వివరించారు. 11 నుంచి 24 రోజుల పాటు కొనసాగనున్న సర్వేలో ఇంటింటా కుష్ఠు వ్యాధి వివరాలు సేకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై.. అవగాహన ఉండాలి

కుష్ఠు అనేది కేవలం చర్మవ్యాధి మాత్రమేనని, బస్తీలలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు వివరించాలని పారా మెడికల్ అధికారి అజ్మీరా రమేశ్ నాయక్ అన్నారు. ఈ మేరకు సీతాఫల్‌మండి క్లస్టర్ పరిధిలోని చిలకలగూడ, గాంధీ దవాఖాన, బోయిగూడ, చుట్టల బస్తీ, కుట్టివెల్లోడి, మహ్మద్ గూడ, మెట్టుగూడ ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న పీహెచ్‌ఎన్, ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లకు అవగాహన శిబిరాలను నిర్వహించారు. శరీరంపై స్పర్శ లేని తెల్ల, ఎర్ర మచ్చలు ఉంటే దానికి అన్ని మల్టీ డ్రగ్ థెరపీ పద్ధతిలో ప్రభుత్వ దవాఖానలలో ఉచితంగా వైద్యం లభిస్తుందన్నారు.

ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న పారామెడికల్ అధికారి అజ్మీరా రమేశ్ నాయక్

రేపు ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ సమావేశం

విజయవంతం చేయాలని జాతీయ అధికార ప్రతినిధి పిలుపు

బేదల బస్తీ గ్రౌండ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సికింద్రాబాద్,మార్చి 8: ఈనెల 10న జరిగే ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ పిలుపు నిచ్చారు.శుక్రవారం సాయంత్రం సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని బేదలబస్తీ గ్రౌండ్‌లో సికింద్రాబాద్ నియోజకవర్గ ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లి కార్జున్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి బొర్ర భిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.....ఈ నెల 10న నిర్వహించనున్న ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతారని చెప్పారు.

ఈకార్యక్రమంలో నాయకులు నర్సయ్య మాదిగ, సీతారాం మాదిగ,శేఖర్ మాదిగ ,శామ్యూల్ మాదిగ, శివప్రసాద్ ,శేషగిరి రావు, మొగులయ్య, ఆంజనేయులు, గిరి, శ్రీకాంత్,శేఖర్,చిట్టి తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల త్యాగాలను గుర్తించాలి

మారేడ్‌పల్లి, మార్చి 8: సికింద్రాబాద్ రెజిమెంటల్‌బజార్‌లోని అమృతవాణి భవనంలో 'క్రైస్తవుల సమస్యలు–రాజ్యాంగం పరిష్కారం' అంశంపై క్రైస్తవ ప్రజాస్వామ్య ఉద్యమం అనే సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సదస్సును నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ జన సమితి పార్టీ ఉపాధ్యక్షులు పీఎల్ విశ్వేశ్వరరావు, లాలాగూడ క్రైస్ట్ చర్చి ప్రెస్బిటర్ ఇన్‌చార్జి ప్రొఫెసర్ ఎం. రాజేశ్వర్ సాలొమన్ ,ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తదితరులు హాజరై మాట్లాడారు. క్రైస్తవులు తమ హక్కుల కోసం ముందు వచ్చి పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, లేని పక్షంలో ఇంకా దాడులు, అవమానాలు, అణచివేతలు ఉంటాయన్నారు. క్రైస్తవ మతంలోకి మారిన దళితులను ఎస్సీలుగా గుర్తించే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే వరకూ పోరాటం చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. క్రైస్తవుల త్యాగాల మీద భారతదేశం నిర్మించబడిందని కానీ క్రైస్తవులు చేసిన దాని గురించి మాట్లాడకపోవడం వల్లన క్రైస్తవులు ఏమి చేయలేదనే అబద్ధపు చరిత్రను రాస్తున్నారన్నారు. గాంధీ స్వాతంత్ర్య పోరాటం చేసేందుకు ముందు విదేశాల్లో ఉన్నప్పుడు ఉద్యమానికి పురిగొల్పింది ఒక మత బోధకుడని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మెల్కిసెదక్, సీపీఐ స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఏసు రత్నం, సీపీఎం నాయకులు ఎండీ అబ్బాస్, కిష్టఫర్ సుధాకర్, స్వర్ణకుమార్, ప్రసాదరావు, అబ్రహం పాల్గొన్నారు

108 జంటలతో రుద్రయాగం

సికింద్రాబాద్,మార్చి 8: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని మేడిబావి ఆర్యసమాజ్‌లో శుక్రవారం రాత్రి 108 జంటలతో రుద్రయాగం నిర్వహించారు.శివరాత్రి పండుగ సందర్భంగా రుద్రయాగం నిర్వహిస్తున్నట్లు ఆర్యసమాజ్ అధ్యక్షుడు రవీందర్ తెలిపారు.వేద పండితులు శాస్త్రోక్తంగా యాగం నిర్వహించారు.

సికింద్రాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ రామాలయంలో శివరాత్రి సందర్భంగా లక్ష దీపాలంకరణలో భాగంగా ఓం ఆకారంలో అలంకరణ చేశారు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

దేవాదాయ ధర్మదాయ శాఖ అదనపు కమిషనర్ జ్యోతి

మారేడ్‌పల్లి/అడ్డగుట్ట/బన్సీలాల్‌పేట్, మార్చి 8: ప్రస్తుత సమాజంలో పురుషులతో సమానంగా మహిళలందరూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఏ రంగంలో మహిళలు పని చేస్తున్నా తమ సత్తాను చాటాలని దేవాదాయ ధర్మదాయ శాఖ అదనపు కమిషనర్ జ్యోతి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కుమ్మరిగూడలోని శ్రీ రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో దేవాలయ అభివృద్ధి కమిటీ ,లలితా సత్సంగ్ సభ్యుల ఆధ్వర్యంలో మహిళా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ... ప్రపంచంలో ప్రస్తుతం మహిళలందరూ పురుషులతో తాము సమానంగా అన్నింటిలో రాణిస్తున్నారన్నారు. ఇలాంటి వాళ్లను స్ఫూర్తిగా తీసుకొని తాము ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాచారంగుట్ట ఆలయం ఈఓ అన్నపూర్ణ, రాజరాజేశ్వరీ దేవాలయం ఈఓ చంద్రశేఖర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వీరలక్ష్మి, ఎస్ఎస్ కుమారి, సుక్కుబాయి, ప్రభావతి, లలితా పారాయణ సత్సంగ్ సభ్యులు పాల్గొన్నారు.

దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ జ్యోతికి జ్ఞాపికను అందజేస్తున్న నాచారంగుట్ట ఆలయ ఈఓ అన్నపూర్ణ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు

మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసిన కార్పొరేటర్ హేమలత

మహిళలను గౌరవించాలి

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వేడుకలకు కార్పొరేటర్ కే.హేమలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు అన్ని రంగాలలో అభ్యున్నతి సాధించాలని ఆమె సూచించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. మహిళా అధ్యక్షురాలు బి.శ్రీలక్ష్మి, మాధవి, లావణ్య, పద్మ, సరిత, ధనలక్ష్మి, ఇందిర, ఉమ, సీమ, హారిక పాల్గొన్నారు.

మహిళలకు అండగా ఎమ్మెల్సీ కవిత

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని కవితకు రాసూరి సునీత కేక్ తినిపించారు. మహిళల హక్కుల కోసం పోరాడి వారికి అండగా నిలబడడంలో ఎమ్మెల్సీ కవిత ముందుంటారని సునీత కొనియాడారు.